స్కెచ్.

# పండుగకు చీరలు

బి. విద్యాసాగర్

రామారావుకు అన్నం వడ్డిస్తూ, అతని భార్య జానకి "ఏమండీ! దీపావళి పండుగకు వొక చీర కొని పెట్టరూ!" అంది

"క్రిందటినెల వొక చీర కొనిపెట్టానుకదా!"

"అది దసరాపండుగకు ఇది దీపావళికి"

"అయితే ప్రతిపండుగకు నీకు చీరలు కావాలన్నమాట రంజాన్, క్రిస్మస్, మొహరమ్‌లకు కూడా చీరలు కావాలా!"

చాల్లెండి! ఎవరన్నా వింటే నవ్విపోతారు. అవి మనపండుగలు కాదు కదు

ఇంతకీ యెంత ఖరీదులో చీర కావాలి! నవ్వుతూ అన్నాడు.

ఓ వంద రూపాయిలతో చాలు.

ఇప్పుడు వీలులేదు జనవరిలో కొనుక్కో అన్నాడు రామారావు చేతులు కడుక్కుంటూ జానకి కనీసం 30 రూపాయలు అయినా యివ్వండి అంది.

రామారావు వొక బ్యాంకులో పనిచేస్తున్నాడు ఆరోజు బాంకుకు వెళ్ళగానే 30 రూపాయలు తన ఖాతాలోనుంచి డ్రాచేశాడు ఇది సుజాతఅనే వొక టైపిష్టుచూసింది ఆ అమ్మాయికి డబ్బుకు యిబ్బందిగావుంది, రామారావుదగ్గర అప్పు తీసుకుందామనే వుద్దేశంతో

రామారావుగారూ! నా కొక చిన్న సహాయం చేస్తారా! ఒక 30 రూపాయలు అప్పుగా యివ్వండి. రేపు జీతం రాగానే తీరుస్తాను, అంది

ఓ.యస్. అలాగే! అన్నాడు రామారావు వుషారుగా

ఏమిలేదు పండుగకు చీర కొనుక్కుందా మనుకుంటున్నాను అందుకే అడిగాను.

అయితే ఆ చీర నేనే కొనిపెడతాను.

మీ కెందుకు కొనిపెట్టడం! అప్పుగా యివ్వండి చాలు అంది సుజాత సంకోచిస్తూ

తప్పేముంది! ఒకఆఫీసులో పని చేస్తున్నప్పుడు వొకరికొకరు యిలాంటి చిన్న మర్యాదలు చేసుకుంటే తప్పేమిలేదు. సాయంత్రం మీయింటికి చీర పట్టుకువస్తాను-

సరి, మీయిష్టం! మీ యింట్లో యేదైనా ఫంక్షన్ వచ్చినప్పుడు మీ బాకీ తీర్చుకుంటాను అంది సుజాత నవ్వుతూ

రామారావు ఆ చిరునవ్వుకు మురిసిపోయాడు— ఈ సంభాషణ పక్క గదిలో వున్న కాంతారావు విన్నాడు- లంచ్ విరామసమయంలో ఏమోయ్ రామారావు! సుజాతను ప్రేమిస్తున్నాడు! రొమాన్సు జోరుగా సాగుతోంది అన్నాడు

ప్రేమలేదు- దోమలేదు- ఆ అమ్మాయి వొక 30 రూపాయలు అప్పు అడిగింది- నేను యిస్తాను అన్నాను అంతే!

కామలే! చీరకొని పెడతానన్నావుకదూ!

అన్నాను. తప్పేముంది! ఒక ఆఫీసులో పనిచేస్తున్నప్పుడు యిలాంటి మర్యాదలు చేసుకోవడంలో తప్పులేదు

మీ ఆవిడకు ఈ సంగతిచెప్పతా!

నీకు పుణ్యంవుంటుంది- చెప్పమాకు అది అపోహ పడుతుంది, అన్నాడు రామారావు, కాంతరావుకు ఆరోజు కాఫీయిప్పించాడు రామారావు కొద్దిగా రసికుడు-

ఆరోజు సాయంత్రం రామారావు బజారుకు వెళ్ళి 30 రూపాయలు పెట్టి చీర కొన్నాడు— ఆ పేకెట్ చేత పుచ్చుకొని బస్సులో చిక్కడపల్లి చేరుకున్నాడు— చిక్కడపల్లిలోనే సుజాత వుంటున్నది— అతని యిల్లు కూడా ఆ ప్రాంతంలోనే బస్సుదిగి నడుస్తుంటే, అతని భార్య జానకి కనిపించింది- అతని గుండెల్లో రైళ్ళు పరుగెత్తినాయి- ఈ పేకెట్ జానకి చూసిందంటే ప్రమాదం అని దాచడానికి ప్రయత్నించాడు- కాని జానకి చూసింది అతనికి యెదురుగావస్తూ చీరమీకే కొనుక్కొని వచ్చారా! ఎంతమంచివారండీ! అంటూ పేకెట్ అతని చేతిలోనుంచి లాక్కుంది- రామా

(తరువాయి ౨౮వ పుటలో)

ఫోన్ : నెం. 45681

దీపావళి సందర్భమున మా శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

# హోటల్ ప్రశాంతి

(ఎయిర్ కండిషన్డ్)

శాఖాహార మరియు మాంసాహార భోజనములకు
ఇంటిని మరిపించే చోటు.

బ్యాంక్ స్ట్రీట్,
హైదరాబాదు

ఫోన్ : నెం 46781

దీపావళి సందర్భమున మా పోషకులకు
శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



శ్రీ



# లక్ష్మీ గణపతివిలాస్

వెజిటేరియన్ రెస్టారెంటు

మొజంజాహి మార్కెట్. హైదరాబాదు

9వ పుటనుండి

## పండుగకు...

రావు ఈ చీర నీకోసం కాదు అని చెప్పుదామనుకున్నాడు- కానినోట వెంట మాటరాలేదు- గత్యంతరం లేక భార్యతో యింటికి చేరుకున్నాడు- మర్నాడు ఆఫీసుకు వెళ్ళగానే సుజాతకు యేమి చెప్పడామా అని ఆలోచిస్తున్నాడు ఇంతలో సుజాత వచ్చి మీరు భలే వారండి! నిన్న సాయంత్రం మా యింటికి వస్తానని రాలేదు- మరచిపోయారా!

మరచిపోలేదు- నిన్న మీకోసం చీరకొన్నాను, బస్సులో చిక్కడపల్లిలో దిగాను- చిక్కులో పడిపోయాను- నాభార్య జానకి బస్సుస్టాప్ దగ్గర కనపించి ఆచీర తనకోసమే ననుకుని మురిసిపోయి, నాచేతిలోనుంచి పేకెట్ లాక్కుంది- ఇంకేమిచేస్తాను? నోరు మూసుకుని యింటికి చేరుకున్నాను... యేమి అనుకోకండి! ఈవేళ కొనుక్కొని వస్తాను అన్నాడు రామారావు–

మీకెందుకు శ్రమ! ఏమీవద్దు నాకు ఆ 30 రూపాయలు అప్పుగా యివ్వండి నేనే కొనుక్కుంటాను- రేపు జీతాలు రాగానే మీ అప్పు తీర్చేస్తాను. ఏమి! మీకు కోపం వచ్చిందా! ఏమిలేదులెండి! మీరు నాకు చీరకొని పెట్టడమేమిటి! బాంకులో యెవరికయినా తెలిస్తే నవ్వుకుంటారు- చెడుగా మాట్లాడుకుంటారు- నా పెళ్ళికి మీరంత కలసి యేదైనా కానుక యిద్దురుగాని లెండి ఇప్పుడేమి వద్దు ప్రస్తుతం నాకు అప్పుయివ్వండి చాలు–

రామారావు సుజాతకు అప్పు యిచ్చాడు తన పథకం దెబ్బతిన్నదని బాధపడుతూ *